క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

దుబ్బాకరూరల్: సీపీఆర్ చేసే విధానంపై తిమ్మాపూర్, రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు భార్గవి, హిమబిందూ మాట్లాడుతూ.. గుండె నొప్పి వచ్చిన వ్యక్తికి సీపీఆర్ చేయడంతో 50 శాతం బతికించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలత, ఎస్‌ఐ మహేందర్, ఎంపీడీఓ భాస్కరశర్మ, తహసీల్దార్ సలీమ్, సూపర్‌వైజర్లు భాస్కర్, వేణు, హెచ్‌ఈఓలు దయాకర్, వేణు, అంగన్‌వాడీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ నెల 5వ తేదీ నుంచి జూన్ 4 వరకు ఎల్లమ్మ జాతర నిర్వహించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, ఎంపీపీ లకావత్ మానస, ఆలయ కార్యనిర్వాహణ అధికారి విశ్వనాథశర్మ, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు పూదరి శ్రీనివాస్‌గౌడ్, పూదరి లక్ష్మినారాయణ, పూదరి రవీందర్ పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



బొడ్రాయికి పూజలు చేస్తున్న ఫ్యాక్స్ చైర్మన్ శరత్‌రావు తదితరులు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గూడెంలో బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గోపూజ స్థాపిత దేవతాపూజ, నవార్ణ మంత్ర దేవత హవనం, ధాన్యాధివాసం, మహాపూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవ రాజశ్రీ, శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లె మోహన్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ, ఫ్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు, గన్నేరువరం ఎంపీపీ మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునికి వడమాల అలంకరణ



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని గణేశ్ నగర్ హనుమాన్ ఆలయంలో ఆంజనేయ స్వామిని గురువారం 1400ల వడలతో అలంకరించారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలు తయారు చేసిన వడమాలలతో స్వామివారికి అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకుడు భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

7న మంత్రి కార్యాలయంలో స్వాములకు భిక్ష

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): హనుమాన్ మాలధారణ స్వాములకు మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో ఈ నెల 7న భిక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు కొండ సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డిలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు భజన కార్యక్రమం అనంతరం హనుమాన్ మాలధారణ స్వాములకు భిక్ష కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్‌రావు పాల్గొననున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని హనుమాన్ స్వాములు అందరూ హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీశ్, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు పిండి అరవింద్, మార్కెట్ డైరెక్టర్ సత్తిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు దుబ్బరాజేశ్వరుడు సిద్ధం

- నేటి నుంచి 3 రోజుల పాటు నిర్వహణ
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు



ముస్తాబైన దుబ్బరాజేశ్వరస్వామి ఆలయం



స్వామివారి మూలవిరాట్

దుబ్బాకటౌన్: కోరిన కోర్కెలు తీర్చే మహిమగల స్వామిగా దుబ్బాక మండలం చౌదర్‌పల్లిలో 400 ఏళ్ల క్రితం స్వయంభుగా వెలసిన దుబ్బరాజేశ్వరుడు ప్రసిద్ధి. ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమి నుంచి 3 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శుక్రవారం నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతుండడంతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చలువ పందిళ్లు, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా నలుమూలల నుంచే కాకుండా కామారెడ్డి, మెదక్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చెల్, వరంగల్, సిరిసిల్ల, జనగామ జిల్లాల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి భారీసంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు.

రోజువారీ కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాలు ఈ నెల 5 నుంచి 3 రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. 5వ తేదీ శుక్రవారం తెల్లవారుజామున మంగళ ధ్వని, వేద పఠనం, ఆలయ ప్రదక్షిణ, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వరపూజతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు పార్వతి దుబ్బరాజేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. అంతకుముందు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాస్నాపనం, మూల మంత్ర హవనం, బలిహరణ, స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. 6వ తేదీ శనివారం స్వామివారి రథోత్సవం కనుల పండువగా జరుగుతుంది. 7వ తేదీ ఆదివారం స్వామివారికి పలు పూజా కార్యక్రమాలు, అన్నదానం తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

వైభవంగా జరుగుతాయి



స్వయంభుగా 400 ఏళ్ల క్రితమే వెలసిన దుబ్బరాజేశ్వరస్వామి మహిమాన్వితుడు. లక్షల భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా స్వామి వారిని కొలుచుకుంటారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం.

–దుబ్బరాజంశర్మ, ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకుడు

నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు



ముస్తాబైన ఆలయం

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో నేటి(శుక్రవారం) నుంచి బొడ్రాయి, గ్రామ దేవతలైన పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలకు ఆలయం ముస్తాబైంది. మూడురోజుల పాటు వైభవంగా ప్రతిష్ఠోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సర్పంచ్ దంపతులు మిట్టపల్లి వసంత రుషి తెలిపారు.

రోజువారీ కార్యక్రమాలు

5వ తేదీ శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు గణపతి పూజ, వరుణానయం, పుణ్యాహవచనం, అఖండదీపస్థాపన, నవగ్రహ కలశ స్థాపన, జలాధివాసం, అగ్నిప్రతిష్ఠ, మంగళ హారతి, 6వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు స్థాపితా దేవతాపూజ, స్థాపితా దేవతా హవనం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, శయ్యాధివాసం, మంగళహారతి, 7వ తేదీ ఆదివారం ఉదయం 6:30 కు స్థాపితా దేవతా పూజ, హవనం, గర్భ సంస్కారం, 8:21 గంటలకు మిధున లగ్న పుష్కరాంశమున యంత్రమూర్తి, మూర్తి ప్రతిష్ఠలు బలిదానం, పూర్ణాహుతి, కలశ మార్జనం, మహాదాశీర్వచనం, అన్నదాన వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. చివరిరోజు గ్రామ దేవతలకు బోనాల సమర్పణతో ఉత్సవాలు ముగుస్తాయని సర్పంచ్ తెలిపారు.

మంత్రికి ఆహ్వానం



మంత్రికి పత్రిక అందజేస్తున్న నాయకులు

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో జరిగే బొడ్రాయి ప్రతిష్ఠ, గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలకు మంత్రి హరీశ్‌రావును ఆహ్వానిస్తూ గురువారం బీఆర్‌ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేశ్, నాయకులు కుమార్, రుషి, రాములు, ఉపేందర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమ్మెకు మద్దతు

అక్కన్నపేట(హుస్నాబాద్): వారం రోజులుగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు మండలంలోని కపూర్‌నాయక్‌తండా సర్పంచ్ భానోతు సంతోష్‌నాయక్ గురువారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శులు చేస్తున్న సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నియామకం

నంగునూరు(సిద్దిపేట): సిద్దిపేట జిల్లా బీజేపీ లీగల్ సెల్ కో–కన్వీనర్‌గా నంగునూరుకు చెందిన శనిగరం నవీన్ కుమార్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి గురువారం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుమారస్వామి, పిట్ల పరశురాములు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లెలు ప్రశాంతతకు నిలయాలు



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

మిరుదొడ్డి(దుబ్బాక): భక్తి భావనతో నిండిన పల్లెలు ప్రశాంతతకు నిలయాలుగా నిలుస్తాయని అఖిల భారత హనుమత్ దీక్షా పీఠాధిపతుడు దుర్గాప్రసాద్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామ పంచాయతీ మధిర గ్రామం ఆరెపల్లిలో అఖిల భారత హనుమాన్ దీక్షా సేవా సమితి ఆరెపల్లి విభాగం ఆధ్వర్యంలో గురువారం భక్తాంజనేయ ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వామి పర్యవేక్షణలో రుద్రాభిషేకాలు, మహాగణపతి హోమం, రుద్రహోమం, మన్యుసూక్త హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఇలాంటి సామూహిక పారాయణాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. భక్తితో పాటు సామాజిక సేవను అలవర్చుకుంటే సమాజంలో మంచి మార్పు లభిస్తుందన్నారు. అనంతరం హనుమాన్ దీక్షా స్వాములకు భిక్ష, చాలీసా పారాయణంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన వితరణ చేశారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



కుకునూరుపల్లి చెరువులో పట్టిన చేపలను చూపుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు

కొండపాక(గజ్వేల్): మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కుకునూరుపల్లి చెరువులో చేపలు పట్టే తీరును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీపై వాహనాలను అందజేసిందన్నారు. అనంతరం కొండపాక మండలంలోని దమ్మక్కపల్లి గ్రామంలో చౌడలమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుగుణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, నాయకులు కనకయ్య, అజీమొద్దిన్, కోగూరి కిష్టారెడ్డి, దుర్గయ్య, కనకయ్య, ఆత్మకమిటీ డైరెక్టర్ భాస్కర్, హైమద్, కొమురెల్లి పాల్గొన్నారు.

ప్రతీ గింజను కొంటాం

ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి భరోసానిచ్చారు. కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం, బొబ్బాయిపల్లి, మేదినీపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోళ్లను ఎంపీపీ ర్యాగల్ల సుగుణ, రైతుబంధు సమితీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్‌లతో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కర్నె లక్ష్మి, కోల శ్రీనివాస్, దశరథం, బచ్చలి మహిపాల్, పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి, ఎంపీటీసీలు చిట్యాల హరితారెడ్డి, ప్రణవీరెడ్డి, డైరెక్టర్లు కనకయ్య, నర్సింహ్మచారి, తహసీల్దార్ ఆశాజ్యోతి, ఏఓ ప్రియదర్శిణి, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

గజ్వేల్: కార్యకర్తల సంక్షేమానికి బీఆర్‌ఎస్ కట్టుబడి ఉందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మహ్మద్ నిజామొద్దీన్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా పార్టీ తరపున గురువారం రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును మృతుడి భార్య అబేదాబేగంకు అందించారు. కార్యక్రమంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దిన్, మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మతిన్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **పరామర్శ**

దుబ్బాక: దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ముత్యాల రామచంద్రయ్య గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, తదితరులున్నారు.

◆ **బాధిత కుటుంబాలకు పరామర్శ**

దుబ్బాక: దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యాల రామచంద్రయ్య గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ గురువారం ఆయన మృతిదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన శివాల్ల యాదయ్య అనారోగ్యంతో, మద్దల సిద్దులు ఆత్మహత్య చేసుకొని మృతి చెందడంతో బాధిత కుటుంబాలను పరామర్శించారు.

◆ **ధాన్యం కొనుగోలు పరిశీలన**

తొగుట(దుబ్బాక): మండలంలోని వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలును తహసీల్దార్ జహీర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఆందోళనకు గురికావొద్దంటూ రైతులకు సూచించారు. కాగా పెద్ద మాసాన్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ సుమలత ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి, పీఏసీఎస్ సీఈవో గంగారెడ్డి, ఏపీఎం మగ్దూం పాల్గొన్నారు.

◆ **చుంచనకోటలో బస్‌పాస్ మేళా**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో గురువారం జనగామ ఆర్టీసీ డిపో ఇన్‌చార్జ్ బాలమణి ఆధ్వర్యంలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ మేళాలో గ్రామంలోని దివ్యాంగులందరికీ బస్‌పాస్‌లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, దివ్యాంగుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రమేశ్, గ్రామ అధ్యక్షుడు దొడ్డి మల్లేశం, ఉపసర్పంచ్ గుడ్ల బాబు, దివ్యాంగులు పాల్గొన్నారు.

◆ **చేర్యాల మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా గణేశ్‌రెడ్డి**

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా దుబ్బాక మున్సిపల్ కమిషనర్ గణేశ్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ గంగిశెట్టి రాజేంద్రకుమార్ వ్యక్తిగత సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో గణేశ్‌రెడ్డిని నియమిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు నేడు ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

ధాన్యం వేగవంతంగా తరలించాలి

డీఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి



బెజ్జంకి ఏఎంసీలో ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న డీఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి

బెజ్జంకి(సిద్దిపేట): కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని వేగవంతంగా తరలించాలని సిద్దిపేట డీఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి ఆదేశించారు. బెజ్జంకితో పాటు మండలంలోని రేగులపల్లె, గాగిళ్లాపూర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నర్సరీలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. నర్సరీల్లో మొక్కల పెంపకం బాగుందన్నారు. హరితహారం కార్యక్రమానికి పని ప్రదేశాలను గుర్తించాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాము, సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మల్లేశం, ఏపీఓ నవీన్, టీఏ జహంగీర్, నరేందర్, కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఇబ్బంది కలగకుండా చూడాలి

నంగునూరు(సిద్దిపేట): కొనుగోలు కేంద్రాలకు వడ్లు తెచ్చే రైతులకు ఇబ్బంది కలగకుండా చూడడంతో పాటు వడ్లను త్వరగా తూకం వేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. గురువారం గట్లమల్యాలలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వివరాలు సేకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సోమిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రమేశ్, తిరుపతి, శ్రీకాంత్, జయరాములు ఉన్నారు.

రైతులు అధైర్యపడొద్దు

అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



మార్కెట్ యార్డులో నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాకటౌన్: వర్షాలకు ధాన్యం తడిసిన రైతులు అధైర్యపడొద్దని ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ధాన్యాన్ని చూపిస్తు మొలకలు వచ్చాయని తమ పరిస్థితి ఎలా అంటూ అదనపు కలెక్టర్‌తో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆందోళన చెందొద్దని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం చేయకుండా ధాన్యం కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బ్రహ్మరావు, సివిల్ సప్లయ్ డీఎం హరీశ్, తహసీల్దార్ సలీమియా తదితరులు ఉన్నారు.

విశ్వకర్మ కౌశల్‌కు నిధులు కేటాయించాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విశ్వకర్మ కౌశల్ పథకానికి నిధులు కేటాయించాలని విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌చారి అన్నారు. ఈ మేరకు విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతితో కలసి కరీంనగర్ పట్టణంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌చారి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌశల్ పథకాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ పథకానికి సంబంధించిన నిధులు విశ్వకర్మలకు అందుబాటులోకి తీసుకురావాలని బండి సంజయ్‌ను కోరామన్నారు. కార్యక్రమంలో కుమారస్వామి, రామోహన్‌చారి, శ్రీనివాస్‌చారి, రవిచారి, భాస్కర్‌చారి పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీటీసీ సాయిమల్లు దంపతులు

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని గురువన్నపేట గ్రామంలో పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ఎంపీటీసీ బచ్చల సాయిమల్లు దంపతులు గ్రామ పెద్దలతో కలసి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే నెలలో గ్రామంలో జరిగే బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాల సమయానికి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఆలయ నిర్మాణానికి ఎంపీటీసీ సాయిమల్లు రూ.లక్ష విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుక్కోజు నర్సింహులు, వైనాల పరశురాములు, బుడిగే రమేశ్‌గౌడ్, బచ్చల శ్రీశైలం, బుడిగే గురువయ్యగౌడ్, అయిలేని గౌడ్, బుడిగే వెంకట్, చంద్రం, కిష్టయ్య, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలల్లో జ్ఞానం పెంచడానికే సదస్సు

జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలు పెంపొందించడానికి బాలల సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని చిన్మయ మిషన్ స్వామిజీ యజ్ఞానంద అన్నారు. గురువారం జగదేవ్‌పూర్‌లో చిన్మయ మిషన్ కేంద్రంలో బాలల సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వ్యక్తిత్వ వికాసంతో పాటు ఉన్నత విలువలను పెంపొందించుకోవాలని కోరారు. బాలలకు వారం రోజుల పాటు సదస్సు నిర్వహిస్తామని, సదస్సులో అన్ని అంశాలపై బాలలకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు సత్తయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటేశం, పద్మ, సబిత పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



చేర్యాల(సిద్దిపేట): కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కరుణాకర్ తదితరులు



దుబ్బాకటౌన్: దుంపలపల్లిలో..

మిరుదొడ్డి(దుబ్బాక): రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఎంపీపీ గజ్జెల సాయిలు అన్నారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్, అక్బర్‌పేటలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మమత, స్వరూప, బాల్‌నర్సింహులు, నాయకులు సూకూరి లింగం, ధర్మారం బుచ్చయ్య, పరశురాములు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చౌడారం, రామునిపట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు సదానందంగౌడ్, కనకరాజు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు పాపయ్య, సర్పంచ్‌లు అనిత బాలయ్య, శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగపురి, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, వీరన్నపేట, చుంచనకోట, ఆకునూరు, చిట్యాల, తాడూరు, వేచరేణి, ముస్త్యాల, రాంపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ నవీన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాల్‌రాజు, తహసీల్దార్ ఆరీఫా, ఏపీఎం బాబురావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బా: రాయపోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని తిమ్మక్‌పల్లి, కొత్తపల్లి, లింగారెడ్డిపల్లి, మంతూర్, అనాజీపూర్, టీకంపేట, గొల్లపల్లి, రామారం గ్రామాల్లో ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరితో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీఓ మున్నయ్య, ఏపీఎం దుర్గాప్రసాద్, ఏంపీఓ లక్ష్మినారాయణ, సర్పంచ్‌లు మౌనిక రాజిరెడ్డి, రంగమ్మ, సరోజన, తదితరులున్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి, దీపాయంపల్లి, శేరిపల్లి బందారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలి

దుబ్బాకటౌన్: రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి, చేర్వాపూర్ వార్డుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణ, కమిషనర్ గణేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా నర్సింహస్వామి జయంత్యోత్సవం



సిద్దిపేటరూరల్: స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సిద్దిపేటరూరల్: పుల్లూరు బండ స్వయంభు లక్ష్మినర్సింహస్వామి జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఏకశిలా బండమీద కొలువై ఉన్న స్వయంభూ లక్ష్మినర్సింహస్వామి జయంతి సందర్భంగా ఉదయం పంచ కలశ అభిషేకం, విశ్వక్సేన ఆరాధన, ఋత్విక్ గరణము, పుణ్యాహవచనం, కుంభారాధన, అభిషేకాలు చేశారు. అనంతరం సుదర్శన నర్సింహ హవనం, పూర్ణాహుతి, సాయంత్రం లక్ష్మినర్సింహస్వామి కల్యాణ ఉత్సవం నిర్వహించారు.

ముగిసిన నాచగిరీశుని ఉత్సవాలు

వర్గల్(గజ్వేల్): నృసింహావిర్భావం.. నాచగిరీశుని జయంత్యుత్సవాల్లో కీలకఘట్టం గురువారం ఆవిష్కృతమైంది. స్వామివారి అష్టోత్తర శత కలశాభిషేకంతో భక్తిపారవశ్యం అలుముకున్నది. నాచగిరి క్షేత్రంలో నాలుగు రోజులపాటు కొనసాగిన స్వామివారి జయంత్యుత్సవాలు ముగిశాయి. సాయంత్రం 6 గంటలకు నృసింహావిర్భావం జరగగా స్వామివారిని దర్శించుకొని భక్తులు పునీతులయ్యారు.

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి గుట్టపై గల లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమంజనం అనంతరం విశ్వక్సేన ఆరాధన, స్వామివారి స్తోత్ర హవనం నిర్వహించారు.